

నేడు నగర పాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (19.12.2022) ఉదయం 10.30 నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 08572-232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

పోరాటాలే ఊపిరిగా ముందుకు..

- జిల్లాలో కార్మికులందరికీ అండగా దూసుకుపోతున్న సిఐటియు
- నేడు, రేపు జిల్లా 8వ మహాసభ ఏర్పాట్లు పూర్తి..

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి:

సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఈ పేరు వింటేనే కార్మికులకు అన్యాయం చేయాలని చూసే యాజమాన్యలకు వణుకు పుడుతుంది. ఉద్యోగ, కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం వహించే అతిపెద్ద ట్రేడ్ యూనియన్ సంస్థ. వారికి జరిగే అన్యాయాలను ప్రతిఘటిస్తూ వ్యవస్థలో మార్పుకోసం కృషి నోరులేని కార్మికులకు అండగా, వారి హక్కుల సాధించడమే ధ్యేయంగా ముందుకు పోతోంది. ఏడేళ్లుగా మన జిల్లాలో కార్మికుల పక్షాన రాజీలేనీ పోరాటాలు నిర్వహించింది. గత పోరాటాలను నెమరవేసుకుని.. భవిష్యత్తు పంథాను రూపొందించుకునేందుకు నేడు, రేపు స్థానిక రెవెన్యూ భవన్‌లోలో ఆ సంఘం ఎనిమిదో మహాసభ జరగనుంది. తొలిరోజు నగరంలో ర్యాలీ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, కందారపు మురళి వంటి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. ఈ మేరకు నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

జిల్లాలో సిపిఎస్‌కు వ్యతిరేకంగా ఒపిఎస్ (పాత పెన్సన్)కు అనుకూలంగా ఉద్యమాలు చేపట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలైన బ్యాంకింగ్, పోస్టల్, ఎల్ఐసి, రైల్వేలను కార్పొరేట్లకు ధారాధత్తం చేయటాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తోంది. విశాఖ ఉక్కు క్రిష్ణపట్నం విద్యుత్ కేంద్రం ప్రయివేటీకరణను నిరసిస్తూ పెద్దఎత్తున పోరాడుతోంది.

మన జిల్లాలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల, అంగన్‌వాడీ, విఓఎ, ఆశా, మధ్యాహ్న భోజనం, విద్యుత్తు, ఆర్‌టిసి, విఆర్‌ఏల సమస్యల పరిష్కారంతో పాటు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించింది. నగరి, పుత్తూరు, నారాయణవనంలలో పవర్‌లూం కార్మికుల సమస్య పరిష్కారంకై పెద్ద పోరాటాన్ని నిర్వహించింది. జిల్లాల విభజన తర్వాత చిత్తూరు జిల్లాలోని 31 మండలాలలో కార్మికులకు అండగా ఉన్నది సిఐటియు మాత్రమే. బోయకొండలో కార్మిక నాయకురాలును ఈఓ చాంబర్‌లో హత్యామత్నం చేసినపుడు పెద్దఎత్తును పోరాటం చేసింది. పుంగనూరులో చింతపండు కార్మికుల సమస్యలపై పోరాటం, కుప్పంలో గార్మెట్ కార్మికుల పోరాటానికి మద్దతు, ఆటో కార్మికులకు అండగా, నగరిలో పవర్‌లూం కార్మికులకు కూలి రేట్లు కోసం నాలుగు గంటలపాటు జాతీయ రహదారి దిగ్బంధం చేసి వారికి కూలీ రేట్లు పెంచేందుకు దోహదపడిన ఘనత కేవలం సిఐటియుకే దక్కింది. కుప్పం, పలమనేరులలో అంగన్‌వాడీల వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించింది. ప్యాక్టరీల కార్మికులకు కనీసవేతనాల కోసం ఉద్యమించింది. అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ,హమాలీ కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తోంది. చిత్తూరులో ఇంటి పనికార్మిరాలపై దొంగతనం మోపి పోలీసులతో కొట్టించినపుడు అండగా నిలబడింది. ఇలా జిల్లాలో కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పోరాటాలు చేస్తోంది సిఐటియు. ఎర్రజెండా సాక్షిగా సాగుతున్న ఈ ఉద్యమాలు మరింత బలపడాలని ప్రజానీకం కోరుకుంటోంది.





మరింత ముందుకు

జిల్లాలో ఇటీవల కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించాం. కార్మికులకు అండగా ఉంటున్నాం. స్థానిక సమస్యలపై కేంద్రీకరణ పెంచాలని అనుకుంటున్నాం. అన్ని తరగతుల కార్మికుల్లోకి సిఐటియు విస్తరించేలా కృషి చేయనున్నాం

- పి. చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి



కార్మిక పోరాటాలపై అణచివేత

కార్మికచట్టాల ప్రకారం యూనియన్ పెట్టుకోవడం, సమస్యలపై పోరాడే హక్కును సాధించుకున్నారు. కనీస వేతనాల కోసం కార్మికులు పోరాడుతూ ఉంటే వారిని అణచేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే రెట్టింపు అవుతున్నాయి. ఈ మేరకు సిఐటియు కృషి చేస్తోంది.

- వాడ గంగరాజు, జిల్లా అధ్యక్షులు

ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు అప్రమత్తం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

మాండూస్ తుపాను ప్రభావం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. వాతావరణం తడిగా మారింది. మరోవైపు రాత్రి సమయాల్లో మంచు కురుస్తున్న నేపథ్యంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అంటువ్యాధులు ప్రభులే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలను పాటించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం. కాచి వడబోసిన నీటిని తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాశం సూచించారు. ప్రజాశక్తితో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ...



డాక్టర్ ప్రకాశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ప్రజాశక్తి: తుపాను నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి: ముఖ్యంగా ఆరోగ్య సిబ్బంది తుపాన్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రతిఇంటినీ సందర్శించి, వారు ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొనుచున్నారు.

ప్రజాశక్తి: గ్రామీణ ప్రాంతాల్లో జ్వరపీడితుల సంఖ్య పెరుగుతుంది. నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటిగ్రేడెడ్ డిసిజ్ సర్వలెన్స్ కార్యక్రమం ద్వారా ఎక్కడైన జ్వరాలు, వాంతులు, విరేచనాలు ఉంటే ముందస్తు ప్రణాళికల ద్వారా గుర్తించి తగినచర్యలు చేపట్టడం జరుగుతోంది. ఇంటింటి సర్వే చేసి వర్షం కారణంగా నిలువ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించడం జరుగుతున్నారన్నారు.

ప్రజాశక్తి: గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి?

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి : నీటిట్యాంకులను శుభ్రపరచడం, అలాగే క్లోరిన్ మాత్రలను పంచడం జరుగుచున్నదన్నారు. ఓఆర్ఎస్ పాకెట్స్, క్లోరినేషన్ మాత్రలను అవసరమైన చోట ఉంచాం. ముఖ్యంగా వైద్యులు, వైద్యసిబ్బంది అందరూ నిరంతరం మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి అత్యవసర చికిత్సలు అందిస్తున్నానున్నారు. కాచ్చి, వడపోసిన నీటిని తాగాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని భుజించాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి: వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత ఉందా...?

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి: చిత్తూరు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో సిబ్బంది కొరత దాదాపుగా లేదు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

ప్రజాశక్తి: మందుల సరఫరా ఎలా ఉంది?

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి: మందుల కొరత అనేది లేదు. జిల్లా కేంద్రం నుండి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలకు మందులను సరఫరా చేయడం జరుగుతుంది.

ప్రజాశక్తి: పిసిపిఎన్ డిటిచట్టం అమలు తీరు ఎలా ఉంది?

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి: వివిధ శాఖల అధికారులతో పిసిపిఎన్ డిటి చట్టం అమలు కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మూడునెలలకోసారి ఈ కమిటీ సమావేశమై జిల్లాలో చట్టం అమలుపై సమీక్షించడం జరుగుతుంది. స్కానింగ్ కేంద్రాలపై నిఘా ఉంచుతున్నాము. లింగనిర్ధారణ చేస్తున్నట్లు సమాచారం వెంటనే స్కానం కేంద్రాలపై దాడులు నిర్వహించి నిర్ధారణ అయితే కేస నమోదు చేయడం జరుగుతోంది.

తిరుపతి నుంచే పవన్ పోటీ..?

గెలుపే ధ్యేయం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుపతి నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయనున్నారు. ఈమేరకు పార్టీవర్గాలు కూడా గట్టిగా సూచించినట్లు సమాచారం.. 2024 ఎన్నికల్లో మూడు ప్రాంతాలు పవన్ కళ్యాణ్ ఎంచుకున్నప్పటికీ తిరుపతి వైపే పవన్ మొగ్గుచూపునట్లు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో గట్టి దెబ్బ కొట్టాలన్న కతనిశ్చయంతో పవన్ ఉన్నారు. అందుకే పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ముందుగా తాను పోటీచేయబోయే నియోజకవర్గం ఎంచుకోవాలని భావిస్తున్నారు.


ఏ నియోజకవర్గమైతే పార్టీతో పాటు తనకు మైలేజ్ వస్తుందని ఆరా తీస్తున్నారు. ఆ బాధ్యతను ఓసర్వే సంస్థకు అప్పగించారు. పవన్ రాజకీయ విమర్శలు చేసిన ప్రతీసారి గెలుపు అనే టాపిక్ బయటకు వస్తోంది. ముందు ఎమ్మెల్యేగా గెలిచి మాట్లాడాలని రాజకీయ ప్రత్యర్థులు సవాల్ చేస్తున్నారు. గతఎన్నికల్లో పవన్ గాజువాక, భీమవరంల నుంచి పోటీచేశారు. రెండుచోట్ల తక్కువ మెజార్టీతోనే ఓడిపోయారు. నేరుగా వచ్చి పోటీ చేయడంతో ఓటమే ఎదురైంది. అందుకే ఈ సారి ముందస్తుగా స్టడీ చేసి పోటీకి దిగాలని డిసైడ్ అయ్యారు. ఏ నియోజకవర్గమైతే సేఫ్? అక్కడ ప్రత్యర్థి పార్టీల బలం? బలహీనతలు తెలుసుకునే పనిలో పవన్ ఉన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా తమ నియోజకవర్గాల నుంచి పోటీచేయాలని పార్టీ అభ్యర్థులు కోరుతున్నారు. ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాలతో పాటు విశాఖ నుంచి ఎక్కువగా ఆహ్వానాలు అందుతున్నాయి.

అయితే పవన్ ఈసారి ఒక నియోజకవర్గం నుంచి మాత్రమే బరిలో దిగుతారని టాక్ నడుస్తోంది. గతంలో మాదిరిగా రెండు నియోజకవర్గాల్లో పోటీచేయడం అంటే ప్రచారం, ఇతరత్రా భారం, రాష్ట్రవ్యాప్తంగా మిగతా నియోజకవర్గాల ఫోకస్ పెట్టాల్సి ఉండడంతో ఒక్క నియోజకవర్గాన్నే ఎంచుకోవాలని ఆయన చూస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే ఓ సర్వే సంస్థకు నియోజకవర్గ ఎంపిక బాధ్యత అప్పగించారని.. పనిలో పనిగా అభిమానులు కార్యకర్తలు, ఓట్లుగా మార్చడం ఎలా అన్నదానిపై కూడా సదరు సంస్థ సర్వే చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికల్లో లక్షలాది మంది అభిమానులు పవన్ ను ఫాలో అయ్యారు. కానీ ఎన్నికల ఫలితాల్లో మాత్రం ఆస్థాయి విజయాలు దక్కలేదు. అందుకే పవన్ చాలా సందర్భాల్లో మీ అభిమానం.. అభిమానం వరకేఉండిపోయిందని.. ఓట్లు రూపంలో మారలేదని గుర్తుచేశారు. అందుకే ఈసారి స్లోగన్‌ను అభిమానుల్లోకి బలంగా పంపించడం ఎలా? అన్నదానిపై వర్కవుట్ చేస్తున్నారు.అయితే పవన్ పోటీచేసే నియోజకవర్గాలకు సంబంధించి రెండు ఆప్షన్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఒకటి కాకినాడ రూరల్, రెండు తిరుపతి, ఇక మూడో ఆప్షన్‌గా పిఠాపురంను ఉంచారు. తిరుపతిలో మెగా కుటుంబ అభిమానులతో పాటు కాపు సామాజికవర్గం అధికం. ప్రజారాజ్యం సమయంలో చిరంజీవి తిరుపతితో పాటు సొంత నియోజకవర్గం పాలకొల్లు నుంచి పోటీచేశారు. పాలకొల్లు నుంచి ఓటమి చవిచూసినా.. తిరుపతి నుంచి మాత్రం అత్యధిక మెజార్టీ సాధించారు. అందుకే సదరు సర్వే సంస్థ సైతం తిరుపతికి ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాకినాడ రూరల్ లో అభిమానుల బలంతో పాటు క్యాస్ట్‌ఫీవర్ తోడైతే మాత్రం వార్ వన్ సైడేనని భావిస్తున్నారు. ఈ రెండింటి తరువాత పిఠాపురం నుంచి పోటీ చేయాలని పవన్‌కు ఆహ్వానాలు అందుతున్నాయి. ఓటర్లో 80 శాతం కాపులు ఉండడమే అందుకు కారణం. ఇక్కడ నుంచి పోటీచేస్తే ఏకపక్షంగా గెలిపించుకుంటామని పార్టీ నేతలు, అభిమానులు, కాపు సామాజికవర్గం ప్రజలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఈ మూడు నియోజకవర్గాలో జనసేన గణనీయమైన ఓట్లు సాధించింది. పిఠాపురంలో అయితే 25 వేలకుపైగా ఓట్లు జనసేన అభ్యర్థికి పోలయ్యాయి. వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుంచి కాకినాడ ఎంపీ గీత వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తారని ప్రచారం సాగుతోంది. కాకినాడ ఎంపీ స్థానానికి కొత్త అభ్యర్థిని రంగంలోకి దించడానికి జగన్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే పవన్ కాకినాడ రూరల్ నుంచి కానీ.. పిఠాపురం నుంచి కానీ బరిలో దిగితే కాకినాడ ఎంపీ స్థానాన్ని సైతం కైవసం చేసుకునే చాన్స్ ఉంటుందని జనసైనికులు భావిస్తున్నారు. అయితే సంక్రాంతి తరువాతే పవన్ ఎక్కడినుంచి పోటీచేస్తారో అనౌన్స్ చేసే అవకాశముందని జనసేన వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

జిల్లా ఐటి కోర్ టీమ్‌కి సిసిటిఎన్ఎస్ అవార్డు

అభినందనలు తెలిపిన ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్‌సిఆర్‌బి ఢిల్లీ వారు గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సిసిటిఎన్ఎస్ (క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్) అవార్డును రాష్ట్రాలు యుటిటి సిఫార్సు చేసిన విధంగా 2022లో సిసిటిఎన్ టి ఐసిజెఎస్ (ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్) అమలులో గణనీయమైన సహకారం అందించి నేరస్తులను పట్టుకోవడానికి కషి చేసినందుకు గాను ప్రతిఏటా వ్యక్తిగత అవార్డును ప్రధానం చేస్తారు. నాలుగవ సమావేశంలో భాగంగా డిసెంబర్ 15,16వ తేదీలలో న్యూఢిల్లీలోని ఎన్‌సిఆర్‌బి ప్రధాన కార్యాలయం, మహిపాల్‌పూర్‌లో జరిగిన రెండు రోజుల కాన్ఫరెన్స్ ఆఫ్ సిసిటిఎన్ఎస్/ ఐసిజెఎస్‌లో అవార్డులను అందించారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురిని ఈఅవార్డు వరించింది. అందులో మన చిత్తూరు జిల్లా నుండి డిసిఆర్బిలో ఐటీ కోర్ టీంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విజె.భాస్కర్‌కు ఈఅవార్డు లభించింది. సదరు అవార్డును రెండు రోజుల పాటు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో భాస్కర్‌కు ఎన్‌సిఆర్‌బి డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారుల సమక్షంలో అందజేయడం జరిగింది. జిల్లా పోలీసుల స్థాయిని మరింత ఉన్నత శికరానికి చేరడానికి పనిచేసిన భాస్కర్‌ను జిల్లా ఎస్పీ, జిల్లా అడిషనల్ ఎస్పీ పి.జగదీష్ ఇతర ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.



అవార్డు అందుకుంటున్న చిత్తూరు సిసి టీం

శ్రీవారి సేవలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని కన్నడనటుడు శివరాజ్ కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన వేదచిత్ర యూనిట్‌తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నటించిన వేద సినిమా 23న మూడుభాషల్లో విడుదల అవుతుందన్నారు. వేద సినిమా మహిళలకు బాగా నచ్చుతుందనీ, మూడు వేర్వేరుకాలాల్లో ఈ సినిమా కథ నడుస్తుందని ఆయన తెలిపారు.



శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని తెలుగుదేశంనేత కేశినేని నాని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శనఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

పేదల నడ్డివిరుస్తున్న వడ్డీ

- రూ.100కు పది నుంచి 20
- చిరువ్యాపారులు, కార్మికులే బాధితులు
- ఏటీఎం కార్డులు, పాస్‌బుక్కులు స్వాధీనం
- తిరుపతిలోనే నెలకు రూ.50 కోట్ల రొటేషన్

ప్రజాశక్తి- తిరుపతి

వడ్డీ... చక్ర వడ్డీ... బారు వడ్డీ... వడ్డీ మీద వడ్డీ! పేరు ఏదైతేనేం! నడ్డి విరిచేస్తుంది. అవసరం కోసం తీసుకున్న అప్పు... ఆస్తులను హారతి కర్పూరం చేస్తుంది! అప్పుడప్పుడు ప్రాణాలూ తీస్తుంది! కూలీలు, తోపుడు బండ్ల వ్యాపారులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, రిక్షావాలాలు, చిన్నస్థాయి ఉద్యోగులే బాధితులు! ఇలా ప్రాణాలు తోడేసే వడ్డీలు మన జిల్లాలో ప్రత్యేకించి తిరుపతి నగరంలో జలగల్లా రక్తాన్ని పీల్చేస్తోంది. రూ. 100 కు పది, 20 రూపాయల నుంచి 30 వరకు వడ్డీలాగే 'స్కీమ్'లు ఎన్నో ఉన్నాయి. వీటికి మీటర్ వడ్డీ, తండల్ వడ్డీ, ప్లాట్ వడ్డీ అంటూ ప్రాంతాన్ని బట్టి పేర్లు మారుతుంటాయి. పేర్లు, పద్ధతులు వేరైనా...పేదల వడ్డీ నడ్డి విరుస్తున్నారు. ఇలా తిరుపతి నగరంలోనే నెలకు రూ.50 కోట్లకు రొటేషన్ అవుతున్నట్లు ఆదాయపన్ను, విజిలెన్స్ అధికారులు భావిస్తుండటం గమనార్హం.



తిరుపతి నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా అమలులో ఉన్న పద్ధతి... 'తండల్ వడ్డీ'. ఇది సింపుల్ లెక్క! రూ.900 ఇస్తారు. రోజుకు వంద చొప్పున పది రోజుల్లో వెయ్యి లాగేస్తారు! ఈలెక్కన వందకు నెలకు రూ.30 వరకు గిట్టుబాటు అవుతుంది. చిన్న చిన్న వ్యాపారులే వీరి టార్గెట్. వెయ్యి నుంచి గరిష్ఠంగా ఐదువేల వరకు మాత్రమే అప్పు ఇస్తారు. నగదుతోపాటు... వస్తువులను కూడా ఇదే పద్ధతిలో ఇస్తుంటారు. ఇలా ఈ వ్యాపారంలో సంపాదించిన మొత్తాన్ని రియల్‌ఎస్టేట్, భవనాల కొనుగోలు, వ్యాపార సముదాయాల్ని కొనుగోలు చేస్తున్నారు. మంగళం ప్రాంతానికి చెందిన కుమార్, మద్దిమానుల సమీపంలోని శిల్ప ఘటనలే కాదు గతంలో తిరుపతి పల్లెవీధిలోని రమేష్ విషయాల్లో వెలుగులోకి వచ్చిందిదే. తిరుపతి శివారు ప్రాంతాల్లోనే దాదాపుగా 500 పైచిలుకు వడ్డీ వ్యాపారులు ఉన్నట్లు సమాచారం. వీరిలో స్మగ్లర్లు, రియల్టర్లు, రాజకీయనేతలు, ప్రభుత్వ, టిటిడి అధికారులూ ఉన్నట్లు తెలుస్తోంది.

తాకట్టు.. రిజిస్ట్రేషన్లు !

లక్షల్లో వడ్డీ తీసుకుంటే... దానికి సెక్యూరిటీగా ఆస్తులను తాకట్టు పెట్టుకోవడం సహజం. ఈ ఒప్పందాన్ని రిజిస్టర్ కూడా చేసుకుంటారు. కానీ... తిరుపతి నగరంలో ఆస్తులను రిజిస్టర్ చేయించుకునే వ్యాపారులూ ఉన్నారు. సమయానికి సొమ్ములు ఇవ్వకుంటే... ఇక ఆస్తి నాదే అని తేల్చేస్తారు. రూ.5 లక్షలకు పైబడి రుణం తీసుకుంటే అంతకు రెండు మూడు రెట్ల విలువున్న పొలం లేదా ఇల్లు తనఖా పెట్టాలి. అంతేకాదు... వడ్డీకి ప్రామిసరీ నోటు రాసివ్వడంతోపాటు, తనఖా పెట్టిన ఆస్తిపై వడ్డీ వ్యాపారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) ఇవ్వాలి. అసలు, వడ్డీ కోసం మూడు నాలుగేళ్లు వేచి చూస్తారు. అప్పటిదాకా డబ్బు కట్టకుంటే... ఆస్తి సొంతం చేసుకుంటారు. అప్పటికి ఆ ఆస్తి విలువ కూడా మూడు నాలుగు రెట్లు పెరిగి ఉంటుంది. అంటే... వడ్డీ వ్యాపారికి అన్ని రకాలుగా లాభం! ఈ తరహా తిరుపతిలోని ఆటోనగర్, జీవకోన, మార్కెట్, మంగళం, తిరుచానూరు ప్రాంతాల్లో విస్తృతంగా ఉంది.

అవసరాన్ని బట్టి మారే వడ్డీ

శుభకార్యాలు, వైద్యం, వ్యాపారానికి పెట్టుబడి... ఇలా అవసరాన్ని బట్టి వడ్డీ రేటు కూడా మారుతుంది. కొందరు... పేకాటకు, మద్యానికి బానిసలై అప్పులు చేస్తుంటారు. ఇలాంటి వాళ్లకు ఇచ్చే వడ్డీ ఆకాశాన్ని తాకుతుంది.

ఆరు దాటితే మోతే...

సాయంత్రం ఆరుదాటితే చాలు 'ఆఫీస్ టైమ్' వడ్డీ వ్యాపారం ప్రారంభమవుతుంది. అంటే... ఉదయం పది గంటలకు రూ.10వేలు ఇస్తే... సాయంత్రం 6లోపు 10,150 కట్టాలి. పొరబాటున ఆరుగానీ దాటిందో... మరుసటి రోజు వడ్డీ కూడా కలిపి 300 కట్టాల్సిందే. ఐదారు రోజులకు మించి డబ్బు చెల్లించలేని పరిస్థితే వస్తే... నడిబజారుపై నిలబెట్టి అవమానిస్తారు. దీంతో... మరో వడ్డీ వ్యాపారి వద్ద ఏ పది రూపాయల వడ్డీకో అప్పు తెచ్చి, ఈ అప్పు కట్టేస్తారు. ఇలా... అప్పుల ఊబిలో కూరుకుపోతున్నవారు ఎందరో! నడ్డి విరిచే మరో వడ్డీ... 'ప్లాట్ వడ్డీ'. వడ్డీతో కలిసి పది వాయిదాల్లో అసలు చెల్లించడమే దీని పద్ధతి. ఉదాహరణకు... 10వేలు తీసుకుంటే... పదినెలలపాటు 1500 చొప్పున చెల్లించాలి. ప్రతి నెలా అసలులో పదోవంతు జమ చేస్తున్నా... చివరి నెలదాకా రూ.500 వడ్డీ రూపంలో కట్టాల్సిందే. ఇది సిసలైన దోపిడీ!

ఆగని కాల్‌మనీ ఆగడాలు


ఒక్క ఫోన్ చేసి అడిగినంతనే రుణం ఇస్తారు.. ఇచ్చేటప్పుడు ఎన్నో తీయని మాటలు చెబుతారు.. ఆ తర్వాత చుక్కలు చూపిస్తారు.. వడ్డీల పేరుతో పీల్చి పిప్పి చేస్తారు. మహిళల్ని వేధిస్తారు. అదే కాల్‌మనీ. రెండేళ్ల కిందట విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసిన ఈ వ్యవహారం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం స ష్టించింది. అధికవడ్డీలతో తీవ్ర వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు ఇటీవల వెలుగుచూడటం గమనార్హం. జిల్లాలోనూ వెలుగు చూస్తుండటం గమనార్హం. ఇటీవల తిరుపతి రూరల్‌కు చెందిన ఓ డాక్టర్ కుటుంబం చిన్నగొట్టిగల్లు మండలానికి సంబంధించిన దళితులకు వడ్డీకి కొంత సొమ్మును ఇచ్చి దాదాపు 15 ఎకరాల భూమిని తాకట్టుపెట్టుకుంది. తీరా ఆ భూమి తమదేనంటూ ఆక్రమించి కంచె వేసి పాగా వేసింది. దీనిపై బాధితులు జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చి మొరపెట్టుకోవాల్సి వచ్చింది. తీరా వీటిపై విచారిస్తే ఇదంతా కాల్‌మనీ ఉదంతమేనని తెలుస్తోంది. వడ్డీ, చక్రవడ్డీ, బారువడ్డీలన్నీ కలిపి ఇస్తే తిరిగి వారి భూమిని ఇస్తామంటూ మెలికపెడుతుండటం గమనార్హం. గతంలో తిరుపతి పద్మావతి పురానికి చెందిన ఓ వ్యక్తి, పుత్తూరుకు చెందిన మరో మహిళ నాగరత్నమ్మలు మీడియా ముందుకు వచ్చారు. మాయమాటలతో తక్కువ వడ్డీ పేరు చెప్పి డబ్బులివ్వడం, ఆ తర్వాత అంతకు నాలుగింతలు వడ్డీ పేరుతో రామ్మూర్తిరెడ్డి అనే వ్యక్తి తమ నుంచి వసూలు చేస్తున్నారంటూ వాపోయారు. తమలాగే మరో 10 మందీ ఆయన ఉచ్చులో చిక్కుకున్నారంటూ ఆవేదన చెందుతూ బాధితుల పేర్లను బయటపెట్టారు. తమలాంటి బాధితులు తిరుపతి, సత్యవేడు, పుత్తూరు, శ్రీకాళహిస్త, తిరుత్తిణి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామంటూ పలు ఆధారాలతో చెబుతున్నా అధికారులు మాత్రం అప్పుడప్పుడు హడావుడి చేయడం తప్ప కఠిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

పచ్చికాపల్లంలో వాలీబాల్ పోటీలు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: పచ్చికాపల్లం పంచాయతీలోని హరిజనవాడలో గత నెల శిఖామణి కుమారుడు భానుప్రకాష్ అనే విద్యార్థి ఆకస్మికంగా మతిచెందాడు. విద్యార్థి జ్ఞాపకార్థం గ్రామంలోని యువకులు ఆదివారం వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. పోటీలను రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, వెదురుకుప్పం ఎస్ఐ గోపి, మండల వైసీపీ సాంస్కృతిక అధ్యక్షుడు, ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.రవికుమార్‌రెడ్డి, వైసీపీ యువత అధ్యక్షులు బొడిరెడ్డి నరేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు క్రీడలపై ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో సుమారు 30 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారి (వెంకటమిని), ఎంపీటీసీ పుష్ప, విజయ్‌కుమార్, దళిత నాయకులు భూపాలయ్య, వైసీపీ మహిళా నాయకురాలు సుమతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిపై గేయం ఆవిష్కరణ



ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజికవేత్త, యువ నేత సయ్యద్ సుహేల్‌బాషా ప్రత్యేకంగా పాటను రచించి ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. చల్లా రామచంద్రారెడ్డి స్వగృహంలో ఆదివారం సీడీని ఆవిష్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గేయాన్ని రచించి హైదరాబాద్ వారిచే ప్రత్యేకంగా పాడించి ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ గిరి, ఉయ్యాల రమణ, అంజాద్‌బాషా, సుబ్రహ్మణ్యంనాయుడు, సద్దాం, బాబు, హేమంత్‌రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



ప్రజాశక్తి-గుడుపల్లి: మాండూస్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా గుడుపల్లి మండలంలోని పంటలను ఆదివారం వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారులు పరిశీలించారు. అధికారులు అధిక వర్షాల కారణంగా పంటలను ఎలా సంరక్షించుకోవాలో సలహాలు, సూచనలిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 33 శాతం కంటే అధికంగా పంట నష్టం జరిగిన రైతుల పంటల వివరాలు అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, ఉద్యాన శాఖాధికారి డింపు ప్రియ రైతులకు సూచనలు చేశారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద తెలిపారు. కార్వేటినగరం మండలంలో జగన్నాథపురం అంగన్‌వాడీ వర్కర్ మెయిన్(ఎస్టీ), సీకాయపట్టెడ అంగన్వాడీ వర్కర్ మెయిన్(ఓసీ), కొటార్వేడు అంగన్వాడీ హెల్పర్(ఎస్సీ), జగన్నాథపురం అంగన్వాడీ హెల్పర్(ఎస్టీ), గాజంకి అంగన్వాడీ హెల్పర్(ఓసీ), శ్రీరంగరాజపురం మండంలో పబ్బచేనుమిట్ట అంగన్వాడీ వర్కర్ మినీ (ఓసీ), పాలసముద్రం మండలంలో దిగువ వనదుర్గాపురం అంగన్వాడీ హెల్పర్(బీసీ-ఎ) ఖాళీలకు విద్యా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను ఐసీడీఎస్ కార్వేటినగరం కార్యాలయానికి చేర్చాలని తెలిపారు.

కార్వేటినగరంలో వృద్ధులకు అన్నదానం



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం వృద్ధాశ్రమంలో జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ చిత్తూరు పార్లమెంట్ మైనారిటీసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సందాని ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు, వద్ధులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మహతి ఫౌండేషన్ సహకారంతో పీఈఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం బైరెడ్డిపల్లి, లక్కనపల్లి గ్రామాల్లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. బైరెడ్డిపల్లి కంటి వైద్యశిబిరంలో 53 మందిని పరీక్షించి వైద్యసేవలు అందించారు. ఇందులో 13 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అలాగే లక్కనపల్లిలో 180 మందిని పరీక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ ఎస్.ఆర్.ఐ నాగరాజు, మునెప్ప, శ్రీనివాసులు. చిన్నప్పయ్య, రవి, రామకష్ణ, జయ, లక్కనపల్లి సర్పంచ్ కష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ మానస రెడ్డి, హర్షిత పాల్గొన్నారు.

ఘనంగా ఛాంపియన్‌షిప్ పోటీలు



ప్రజాశక్తి- క్యాంపస్: తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఈనెల 17, 18న ఘనంగా ఐ.ఎస్.ఎఫ్. గేమ్స్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి, కరాటే ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. ప్రెసిడెంట్ డాక్టర్ భార్గవ్, ప్రధాన కార్యదర్శి చరణ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ చంద్ర శేఖర్ నాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లతా బాలాజీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: గ్రామాల్లోని సమస్యలకు సర్పంచులు, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. ఆదివారం కార్వేటినగరం వెలుగు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విద్యుత్తు ఎప్పుడు పడితే అప్పుడు సరఫరా నిలిపేస్తున్నారని సభ దష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సబ్ ఇంజినీర్ దినేష్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాండ్లపేట ప్రాథమిక పాఠశాల దుస్థితిలో ఉందని సర్పంచ్ శేఖర్‌రెడ్డి ఎంఈవో దష్టికి తీసుకెళ్లగా మూడో విడత నాడు-నేడు కింద మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గజంకి పంచాయతీకి 15 విద్యుత్ స్తంభాలు కావాలని అధికారుల దష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోపిశెట్టిపల్లిలో విద్యుత్తు స్తంభాలు తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పనులు చేపట్టలేదని సర్పంచ్ కరుణశ్రీ విద్యుత్ అధికారులపై అసంతప్తి వ్యక్తం చేశారు. 21వ తేదీన సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందించడం జరుగుతుందని ఎంఈవో విజయ్ కుమార్ తెలిపారు. మండలంలో 400 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సర్పంచులు, ఎంపీడీవోలు కషి చేయాలని ఏఈ యోగేంద్రనాయుడు కోరారు. తుపాను కారణంగా కొటార్వేడు, గంగమాంబాపురం గ్రామాలలో పంట నష్టం వాటిల్లిందని, జిల్లా అధికారులకు పంపినట్లు ఏవో హేమలత తెలిపారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కూలీలకు పనులు కల్పిస్తున్నామని ఏపీవో జోష్ణవి తెలిపారు. కొత్త కూలీలకు వెయ్యి మందికి జాబ్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ముక్కరవానిపల్లి వద్ద రోడ్డు అసంపూర్తిగా ఉందని.. పనులు పూర్తి చేయాలని సర్పంచ్ గుణవతి వాపోయారు. కష్ణాపురం ప్రాజెక్టులో జైకా నిధులతో 40 శాతం పనులు పూర్తయ్యాయని..బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టు పనులు నిలిపేశారని ఏఈ ప్రకాష్ తెలిపారు. కొల్లగూడ గ్రామంలో ఆరు నెలలుగా లైన్‌మెన్ రాకపోవడంతో పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఎంపీటీసీ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో మోహన్‌మురళీ మాట్లాడుతూ తుపాను కారణంగా అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర సమయంలో రూ.పది వేల వరకు ఖర్చు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ కష్ణయాదవ్, ఈవోఆర్డీ లక్ష్మీపతి, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-యాదమరి: గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. చిత్తూరు టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన వాయిస్ ఆఫ్ రూరల్ డాక్టర్స్, బోర్డ్ ఆఫ్ యాన్సెస్ట్రాల్ అండ్ ఆల్టర్‌నేటివ్ మెడికల్ సైన్సెస్ 14వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని , పది రోజులలో కమిటీతో చర్చలు జరిపి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని గ్రామీణ వైద్యులకు హామీ ఇచ్చారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన 429 జీవో ప్రకారం ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాలలో 80 శాతం మంది జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్నట్లు ఆ సంఘ నాగిశెట్టి రవి తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించడంతో శిక్షణ తరగతులు మధ్యలోనే నిలిపేశారని.. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు జీవోలు జారీ చేయడానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చి శిక్షణ తరగతులు కొనసాగించలేకపోయాయని ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు దష్టికి సభ్యులు తీసుకెళ్లారు. జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయరాదని.. నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం మాత్రమే అందించి అత్యవసర కేసులు ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని సూచించారు. ఉత్తమ సేవలకు గాను పలువురు గ్రామీణ వైద్యులకు జడ్పీ ఛైర్మన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు.



కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు నాగిశెట్టి రవి, రుద్ర శ్రీనివాసులు, రవీంద్రబాబు, కిషోర్, భాస్కర్, కేశవరెడ్డి, జవహిర్, సతీష్, గోవిందరాజులు, బిశ్వాస్, బాబు, మధుకర్‌రెడ్డి, 350 మంది సభ్యులు పాల్గొన్నారు.

అ'పూర్వ'ం.. కలయిక..!

ప్రజాశక్తిల-గంగాధరనెల్లూరు: తూగుండ్రం హైస్కూల్లో 1982-83లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం తూగుండ్రం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 45 ఏళ్ల తర్వాత ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాధవన్, దొరై రాజ్, కష్ణన్, మోహన్ పిళ్లై, రామానాయుడు, ప్రభాకర్‌లకు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం టీచర్ల పాదాలకు పూర్వ విద్యార్థులు నమస్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు పలుకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇలాగే పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించి చదువుకున్న స్కూల్‌కు తమ వంతు తోడ్పాటు అందించాలని తీర్మానించుకున్నారు.



టీడీపీ నాయకుడి మృతికి చంద్రబాబు సంతాపం

ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని ముద్దనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నాగరాజు మృతికి మాజీ ముఖ్యమంత్రి, కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు చంద్రబాబునాయుడు తన సంతాప సందేశాన్ని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి పంచాయతీలో ఎనలేని కషి చేశారని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులు ఈ విషాదం నుంచి కోలుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మండలంలోని నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: దళిత, గిరిజన వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గ పార్టీ సభ్యుల సమావేశాన్ని ఆ పార్టీ నేత జయరాం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా దళితులు, గిరిజనులు నివసిస్తున్న గ్రామాల్లో స్మశానవాటికలు లేకపోవడం, మురుగునీటి కాలువలు, సీసీ రోడ్లు, మంచినీటి కుళాయిల సౌకర్యాలు లేకున్నా పటించుకోవడం లేదన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మణి, దాసరి చంద్ర, రఘు, మార్ కొండయ్య, మోహన్, జయరాం, రవి, మౌలా తదితరులు పాల్గొన్నారు.

ఫర్నిచర్ షాప్‌లో దూరిన పాము


ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఆర్డియం గేట్ నారాయణవనం రోడ్డు దగ్గర అరుణా ఎంటర్‌ప్రైజెస్ షాపులోకి ఆదివారం నాగుపాము దూరి హల్చల్ చేసింది. వెంటనే షాప్ యజమాని అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్నేక్ స్నాచర్ శ్రీకాంత్ వెంటనే అక్కడికి చేరుకుని పామును సురక్షితంగా పట్టుకొని అటవీప్రాంతంలో విడిచిపెట్టారు.

ఘనంగా ఆరాధన దినోత్సవం

ప్రజాశక్తి-యాదమరి: క్రిస్మస్ సందర్భంగా చిన్నంపల్లి ఫాస్ట్‌రేట్‌లో ఘనంగా ఆరాధన దినోత్సవం నిర్వహించారు. ఆదివారం క్రిస్మస్ ముందస్తు సంబరాలకు రెవరెండ్ ఆనంద్ సర్జన్ ఏసుక్రీస్తు గురించి బోధించారు. క్రిస్మస్ సందర్భంగా మండల పరిధిలోని ఉపదేశకులకు, సభ మనియం, పీసీ సభ్యులకు దుస్తులు, బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆపద సమయంలో ఇతరులకు సహాయం చేసే గుణం అలవాటు చేసుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా సోదరి భావంతో మెలగాలన్నారు. సహాయం చేసే గుణం ఉన్నవారికి దేవుడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని తెలిపారు. యాదమరి మండలం చిన్నంపల్లి గురుసేకర మండపానికి మిస్టర్ జోష్వా జిల్లా మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ పాల్గొని క్రీస్తు సందేశాన్ని బోధించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఆనంద్ సర్జన్ ,బోధకులు అమ్మగారు మిస్టర్ తెహిలా లోటాస్, మిస్టర్ కుమార్ ,మిస్టర్ పన్నీర్ సెల్వం, చిన్నంపల్లి ఫాస్టేట్ కార్యదర్శి కే మనోహర్, కోశాధికారి రాజశేఖర్, క్రైస్తవ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శూన్యం



పెద్దపంజాణిలో..

ప్రజాశక్తి-పెద్దపంజాణి: వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివద్ధి జరగలేదని, ఈ ప్రభుత్వంలో 'ఇదేమి ఖర్మ ..మన రాష్ట్రానికి' అంటూ ప్రజలు వాపోతున్నారని టీడీపీ మండలాధ్యక్షులు నందకుమార్, మాజీ ఎంపీపీ మురళీ అన్నారు. ఆదివారం మండలంలోని మాదనంపల్లి, రాజుపల్లి గ్రామ పంచాయతీలో 'ఇదేమి ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు గత ప్రభుత్వాలు కల్పించేవని.. వైకాపా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల వారికి ఎలాంటి రుణాలు మంజూరు చేయకుండానే కార్పొరేషన్ ఛైర్మన్ల గడువు ముగిసిందని, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం ఏ రకంగా సాయం చేస్తుందో గ్రహించవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధిని మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ వారిపైనే అక్రమ కేసులు పెడుతున్నారని.. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు ఆనంద, మాజీ ఎంపీపీ మురళీకష్ణ, మాజీ సర్పంచులు చలపతి, ముత్తుకూరు మణి, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, నాగిరెడ్డి, లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తినాయుడు, గంగప్ప, కష్ణారెడ్డి, వేమారెడ్డి, చెంగారెడ్డి, వేమారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, గణపతి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: వైసీపీ ప్రభుత్వం తప్పిదాలను ప్రజలకు తెలియజేయాలని మండల టీడీపీ అధ్యక్షులు జయప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలో తగ్గువారిపల్లి పంచాయతీలో ఉప సర్పంచ్ లోకనాథ్‌నాయుడు ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన జగనన్న కాలనీలో ఎక్కడా వసతులు లేవని.. గత ప్రభుత్వంలో నిర్మించిన గహాలకు ఓటీఎస్ అనే పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడి వద్ద రూ.పదివేలు నగదును జమ చేసుకొని నామమాత్రపు పత్రాలు మంజూరు చేశారని వాపోయారు. వాటిలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫోటో ఉండటంతో బ్యాంకులో వాటిని నమ్మి రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమలనాథరెడ్డి, నాయకులు జనార్దన్ గౌడ్, నాగరాజుగౌడ్, రమణ, శివ రామ్, సురేందర్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో..

రామకుప్పం: రాష్ట్రంలో టీడీపీ పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారని.. రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించేది టీడీపీనేనని మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బజారువీధిలో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రజా వ్యతిరేకత విధానాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. గడచిన మూడున్నర సంవత్సరాల నుంచి ఏ ఒక్క అభివద్ధి పనులు చేపట్టకపోగా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో అస్తవ్యస్త పాలన సాగుతుందని తెలిపారు. కార్యక్రమాలలో బాలరాజు, మంజునాథ్, సతీష్, అవినాష్, నరసింహ,అమర్,హుస్సేన్, ఆదిల్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ డేల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి మంగళం: రీజనల్ సైన్స్ సెంటర్లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెస్ట్‌కు మొత్తం 34 మండలాల నుంచి 186 మంది విద్యార్థులు పాల్గొనగా.. అందులో తిరుపతి-కరకంబాడి మార్గంలోని స్ప్రింగ్ డేల్ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానం కైవసం చేసుకుంది. టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు బి.అక్షత్ రెడ్డి, బి. యశ్వంత్ రెడ్డి, ఇ. సాయి సాహిత్‌లు విజేతలుగా నిలిచారని, దీంతో జనవరి నెలలో కడపలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హతను సాధించారని, ఎంపికయిన విద్యార్థులను స్కూల్ అధినేత కె.ఎస్. వాసు ప్రత్యేకంగా అభినందించారు.



క్రైం వార్తలు

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు



ప్రజాశక్తి-పూతలపట్టు: కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పూతలపట్టు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఐరాల మండలం ఉప్పరపల్లికు చెందిన గోపి, పూతలపట్టు మండలం అయ్యప్పగారిపల్లికి చెందిన మదన్మోహన్ ఆదివారం ఉదయం పాటూరు వాగులో తక్కువ ధరతో మద్యం అమ్ముతుండగా సమాచారం అందుకున్న ఎస్సై సిబ్బందితో వెళ్లి వారి వద్దనున్న రూ.లక్ష విలువైన కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 432 మద్యం సీసాలతోపాటు రూ.45 వేలు నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిని రిమాండుకు తరలించారు. అలాగే పి. కొత్తకోట పంచాయతీలోని ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.85,040 లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ హరిప్రసాద్‌ను, సిబ్బందిని చిత్తూర్ డీఎస్పీ శ్రీనివాస్ మూర్తి ప్రశంసించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కష్ణయ్యశెట్టి, మనోహర్‌రాజు, గోపీనాథ్, వినోద్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల వైఖరి మారాలి



ప్రజాశక్తి-పలమనేరు: నియోజకవర్గంలోని వి.కోట మండలం తోట కనుమ గ్రామ తలారి మునివెంకటప్ప భూమి విషయంలో రెవెన్యూ అధికారుల వైఖరి మారాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డీవీ మునిరత్నం, వేలాయుధం డిమాండ్ చేశారు. ఆదివారం కస్తూరినగరం వద్ద బాధితుడు ముని వెంకటప్ప భూమి అన్యాక్రాంతమైన విషయాన్ని బాధితులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఆక్రమణకు గురైన భూమిలోనే బాధితులతో కలిసి రెవెన్యూ అధికారుల మొండి వైఖరిని ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి బాధితుడికి ఇప్పించాలని సుమారు 10 రోజుల క్రితం వి.కోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన సందర్భంలో తహసీల్దార్ స్పందిస్తూ వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు భూమి దరిదాపులకు వెళ్లకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భూమికి సంబంధించిన రికార్డులు ఆక్రమణదారుడైన బాలప్పకు లేకపోయినా దౌర్జన్యంగా దళిత సామాజిక వర్గానికి చెందిన మునివెంకటప్ప భూమిని ఆక్రమించడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కిందకి వస్తుందని వెంటనే అధికారులు స్పందించి ఆక్రమణదారునిపై కేసు నమోదు చేసి బాధితులకు భూమి ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని అన్ని దళిత, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ఎదుట పరిష్కారం అయ్యేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రవికుమార్, మనీ, బాలచంద్ర, ఆనంద్, రాజమణి, మునిరత్నం, సుబ్రహ్మణ్యం, సోము, రాజా, లక్ష్మీదేవి, బుజ్జమ్మ, బిందు, మునెమ్మ కవిత, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు



ప్రజాశక్తి-తిరుపతి మంగళం: రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని పోలీసులు దగ్గరుండి హింసను ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారని తిరుపతి మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మ ఆరోపించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అనడానికి మాచర్ల సంఘటన ఉదాహరణగా చెప్పొచ్చు అన్నారు. ప్రజా నాయకుడిగా పేరుగాంచిన మాచర్ల ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే అధికార పార్టీకి చెందిన నాయకులు ఉద్దేశపూర్వకంగా గొడవలకు దిగి ఆ ప్రాంతంలో అశాంతిని నెలకొల్పారన్నారు. అడ్డుకోవాల్సిన పోలీసులు దగ్గరుండి గొడవలను ప్రేరేపించడం మంచిది కాదని, అధికార పార్టీ వారు గడపగడపకు కార్యక్రమం చేసుకోవచ్చు గాని, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి నాయకులు ఏ కార్యక్రమాలు చేయాలన్నా అవాంతరాలు సష్టించడం అధికార పార్టీకి తగదన్నారు. బ్రహ్మారెడ్డి పైనే హత్యాయత్నం చేసి తిరిగి కేసు నమోదు చేయడం దారుణం అన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజలు ఆస్తులను వదులుకొని ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటాయన్నారు. వైసీపీ వాళ్లు దాక్కునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఇటువంటి భయభ్రాంతులకు గురిచేసే కార్యక్రమాలు ఎన్ని చేసినా భయపడే ప్రసక్తే లేదని, ప్రజల వైపున ఉండి వారిని చైతన్యం చేయడం కోసం ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికష్ణ, తిరుపతి పట్టణ అధ్యక్షులు చినబాబు, సురా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీపై తప్పుడు ఆరోపణలు చేయకండి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: టీటీడీపై తప్పుడు ఆరోపణలు చేయరాదని పాలకమండలి మాజీ సభ్యులు వెంకటరమణ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు .ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టీటీడీకి భంగం కలిగే విధంగా వ్యవహరించరాదని హితవు పలికారు. టీటీడీ లాంటి సంస్థ లో అవినీతి పరులు ఉండరాదని, అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారికైనా శిక్ష పడాల్సిందేనన్నారు. గతంలో ఇలా చాలామంది దళారులు, ఉద్యోగులు, పాలకమండలి సభ్యులతోపాటు అర్చకులు విషయం లోనూ అవినీతి జరిగిన ప్రతి సందర్భంలోనూ శిక్ష పడిందని తెలిపారు. అయితే గత కొద్ది రోజులుగా చలామణి అవుతున్న వార్త ఈవో ధర్మారెడ్డి ని టీటీడీ నుంచి పంపించేయాలని.. స్వతహాగా వారైనా రాజీనామా చెయ్యాలని.. వారు చేసిన అవినీతి ఏంటి? కోర్టు లో పెండింగ్ ఉన్న వ్యవహారానికి, పైగా గతంలో వీరి హయాంలో జరగని విషయానికి రాజకీయ రంగు పులిమి అవినీతి ఆరోపణలు రుద్దటం సమంజసం కాదని, సొంత ప్రయోజనాల కోసం అంకిత భావంతో పనిచేసే అధికారులను అకారణంగా బజారున పెట్టొద్దని పేర్కొన్నారు.